స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి







# జమీన్ రైతు


సంపుటి : 80 సంచిక 1 2-1-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-







# ప్రజారాజ్యంలో పవన్ కళ్యాణ్ సునామీ!

ప్రజారాజ్యం పార్టీలో ఒక కొత్త ...గానికి నాంది పలికాడు పవన్ ...్. సుతిమెత్తటి మాటలు, నొప్పిం... విమర్శలతో కాలం గడుపుతున్న ... దిశ, దశలను ఒక్కసారిగా మార్చి ...శాడు. ప్రత్యర్థుల గుండెలలో పదు... మాటల ఈటెలు దించి, కదనానికి ...దువ్వే అసలు సిసలు రాజకీయ ...కి శ్రీకారం చుట్టాడు. హైదరా... నాంపల్లిలోని భీమ్‌రావ్‌బాడ ...సితుల సమస్యపై జరిగిన ధర్నాలో ... కళ్యాణ్ వాడిన భాష, చేసిన విమర్శలు, తిట్టిన తిట్లు ప్రజారాజ్యం కార్యకర్తలలోనే కాక, తతిమా రాజకీయ పార్టీలను కూడా ఉలిక్కి పడేట్లు చేశాయి.

ప్రజారాజ్యం ధోరణికి పూర్తిగా భిన్నం ఈ వైఖరి. ఆ పార్టీ పుట్టుకలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ మిత్రా, డాక్టర్ వినయ్‌కుమార్ వంటివారు గతంలో లోక్‌సత్తా నేపథ్యం నుంచి వచ్చిన వారు. ప్రత్యక్ష రాజకీయాలలో వారికి అనుభవం లేదు. దానితో సభ్యత పేరిట వారు విమర్శలకు దూరంగా మెలిగారు. చిరంజీవిని కూడా ఆ మూసలోకి మళ్లించారు. పాతికేళ్ల క్రితం ఎన్టీఆర్ వలె రాష్ట్ర రాజకీయాలను వశం చేసుకోవాలనే లక్ష్యంతో జనం మధ్యకు వచ్చిన చిరంజీవి, రాజకీయ పోరాటం విషయంలో ఎన్టీఆర్‌కు భిన్నమైన ధోరణి అనుసరించేట్లు చేశారు. ఇది పార్టీలో చేరిన వారికెవరికీ నచ్చలేదు. రాజకీయం ఒక యుద్ధంతో సమానమైనప్పుడు, తుపాకి పేలిస్తే శత్రువుకు గుండు తగులుతుందేమో అని భయపడుతూ నడుచుకోవడం వెర్రితనమని అందరి అభిప్రాయం. కానీ చిరంజీవితో సహా పార్టీ నేతలందరూ మెతక వైఖరితోనే నడుచుకొన్నారు. అందరు రాజకీయవాదుల వలె తిట్లు, శాపనార్థాలు కాకుండా, మెత్తటి మాటలతో ఉపన్యాసాలు చేస్తే ప్రజలు దాన్ని ఒక కొత్తదనం వలె స్వీకరించి, అభిమానిస్తారన్నది వారి వ్యూహం. అయితే అది వికటించింది. రాను రాను పార్టీలో పోరాట పటిమ లేకుండా, నీరసం నిస్సత్తువ ఆవహించేట్లు చేసింది. జనం


తొరవ 14వ పేజీలో


## రామోజీరావు సర్వే ఏమి చెప్తున్నది?

ఈనాడు అధినేత రామోజీ రావుకు ప్రతి ఎన్నికల ముందు స్వంతంగా సర్వేలు నిర్వహించడం అలవాటు. పాతికేళ్ల క్రితం ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ పెట్టినప్పటి నుంచి దాన్నొక సాంప్రదాయంగా పాటిస్తున్నారాయన. అయితే ఆయన జరిపే సర్వేలన్నీ ఈనాడులో ప్రచురితం కావు. రాష్ట్ర రాజకీయంపై తనకు స్వంత అవగాహన కోసమే వీటిని వాడుకొంటూ వుంటారు. తనకు ఇష్టులైన రాజకీయ వాదులకు మార్గదర్శకత్వం చేస్తారు. ఆ కోవలోనే తాజాగా ఒక సర్వే జరి


తొరవ 3వ పేజీలో





నెల్లూరుజిల్లాలోనూ...

# బయటపడ్డ అవినీతి 'ఎలుగుబంటి' స్వాహాపర్వం!

**ఎసిబి వలలో పడ్డ మత్స్యశాఖ ఇఇ సూర్యనారాయణ జిల్లాలో మత్స్యశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, సర్వశిక్షా అభియాన్, బిసి సంక్షేమశాఖల నేతృత్వంలో 8 కోట్ల రూపాయల పనులు చేపట్టినట్లు తెలిసింది. ఈ పనుల నాణ్యతపై విమర్శలు రేగుతున్నా పట్టించుకొన్న అధికారి లేరు.**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మత్స్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ చేసిన అవినీతి లీలలు నెల్లూరుజిల్లాను కూడా తాకాయి. సూర్యనారాయణ సంపాదనకు మించి కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై ఇటీవల అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకొన్న విషయం తెలిసిందే. సూర్యనారాయణ అక్రమ ఆస్తులు సంపాదించడం వెనుక ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్ అధికారుల ప్రమేయం వున్నట్లు వార్తలొస్తున్నాయి.

రాష్ట్రప్రభుత్వాన్ని సూర్యనారాయణ వ్యవహారం ఒక్క కుదుపు కుదిపేసింది. సూర్యనారాయణ అక్రమ ఆస్తుల వెనుక ప్రభుత్వంలోని పెద్దల హస్తం వుందన్న ఆరోపణలు రావడంతో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విచారణకు ఆదేశించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సూర్యనారాయణ కాంట్రాక్టు పనులు చేపట్టినట్లు వెల్లడైంది. నెల్లూరుజిల్లాలో కూడా వివిధ శాఖలకు సంబంధించిన కాంట్రాక్టు పనులు చేసినట్లు వెల్లడి కావడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ కాంట్రాక్టు పనుల కుంభకోణంలో ఎవరి ప్రమేయం వుందన్న కోణంలో ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు.

మత్స్యశాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సూర్యనారాయణ ఇతర శాఖల్లో కూడా తలదూర్చి కాంట్రాక్టు పనులు చేపట్టడం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. మత్స్యశాఖ, పంచాయితీరాజ్, సర్వశిక్షా అభియాన్, బి.సి సంక్షేమశాఖలలో చేపట్టిన పనులలో సూర్యనారాయణ పోషించిన పాత్ర బయటపడింది. సూర్యనారాయణ పర్యవేక్షణలో జరిగే ప్రతిపనిలో ఇతర ఇంజినీరింగ్ విభాగం అధికారులెవ్వరూ తలదూర్చను దగ్గరకు రారు. మన జిల్లాలో మత్స్యశాఖకు సంబంధించి ఇంజినీరింగ్ విభాగం అసలు ఏర్పాటు కాలేదు. మత్స్యశాఖ అధికారులే అన్ని చూస్తుంటారు.

2004 డిసెంబర్ నెలలో సంభవించిన సునామీ పుణ్యమా అంటూ మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. కోట్లరూపాయలలో జరిగిన నష్టాలను పరిగణనలోకి తీసుకొన్న ప్రభుత్వం అందుకు తగిన విధంగా సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేసింది. బోట్లు, వలలు, పచ్చిచేపలు, చేపలు ఎండబెట్టుకొనే యార్డులను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాలన్ని కూడా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలోనే జరిగాయి. అప్పటి జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లు భారీస్థాయిలో సునామీ నిధుల కుంభకోణానికి పాల్పడ్డారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సునామీ బాధితుల కోసం విడుదల చేసిన నిధుల స్వాహాపై అనేక ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం ఎవరిపై చర్య తీసుకోలేదు.

జిల్లా మత్స్యశాఖ అధికారులు నిధులు స్వాహాచేసి ఆశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణకు ముట్టజెప్పినట్లు తాజాగా వెల్లడికావడం ఆశాఖ ఉద్యోగుల్లో కలకలం రేపింది. మూడు సంవత్సరాల క్రితమే అవినీతి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని

తరువాయి 14వ పేజీలో




మైపాడులో సూర్యనారాయణ నేతృత్వంలో కట్టించిన చేపలు ఎండబెట్టుకొనే ప్లాట్‌ఫారం.

## విచారణ జరపాలి!



జిల్లా మత్స్యశాఖలో సునామీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఆ శాఖ అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ వ్యవహారం కారణంగా అనేక అవినీతి, ఆరోపణలు వస్తున్నాయి. ఈ అవినీతి, అక్రమాల వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం వుండే అవకాశం వుంది.

*చిన్ని రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం.*

## అధికారులపై చర్యలు తీసుకోవాలి!

మత్స్యకారులకు అందించాల్సిన నిధులు, చేపట్టిన వివిధ నిర్మాణాలలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం మత్స్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ వ్యవహారం బయ



టకు పొక్కడం వలన ఆయనకు జిల్లాతో వున్న సంబంధాలు కూడా బహిర్గతమైనాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధ్యులను శిక్షించాల్సిన అవసరం వుంది.

*వెంకటేశ్వర్లు, మత్స్యకారుడు.*


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

MYTHRI DENTAL CLINIC

మా ప్రత్యేకతలు: ◆ పిప్పి పళ్లకు మరియు చిగుళ్ల వ్యాధికి వాటి లక్షణాలను బట్టి, వాటి తీవ్రతను బట్టి చికిత్స ◆ విరిగిన పళ్లను తిరిగి యథాస్థితికి తెచ్చుటకు అత్యాధునిక చికిత్స. ◆ ఎత్తు పళ్లు, వంకర పళ్లను క్రమముగా చేయు చికిత్స. ◆ పళ్లు ఊడిపోయిన వారికి కృత్రిమ దంతాలు అమర్చుట.

డా॥ ఎ.నరేంద్రనాథ్ BDS డెంటల్ సర్జన్

డా॥ శ్రీమతి ఎ.సునీత BDS డెంటల్ సర్జన్

మైత్రి డెంటల్ క్లినిక్

ఫస్ట్‌ఫ్లోర్, జి.ఆర్.ఆర్.కాంప్లెక్స్, వెంకటరమణ థియేటర్ ఎదురుగా దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 2341840, 99891 00887



శ్రీ రంగనాథ పరబ్రహ్మణే నమః
శ్రీమతే రామానుజాయనమః

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానము

రంగనాయకులపేట, నెల్లూరు. ఫోన్: 2331156

వైకుంఠ ఏకాదశి ఆహ్వానము



పగల్‌పత్తు ఉత్సవములు — ప్రతిరోజు సాయంత్రం 6-00 గంటలకు

రాపత్తు ఉత్సవములు — ప్రతిరోజు సాయంత్రం 7-00 గంటలకు

వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనము

ముక్కోటి

ఉభయదాత : శ్రీమతి ఆనం వెంకట రమణమ్మ గారు





కృతజ్ఞతలు



ఇట్లు :

ధర్మకర్తల మండలి

శ్రీ మాగుంట విజయరెడ్డి
శ్రీ కొండ్రెడ్డి రంగారెడ్డి
శ్రీ నంపతి హనుమంతరావు
శ్రీ కంచల వెంకటేశ్వర్లు
శ్రీ కొల్లిపాకం రవీంద్రనాథ్‌రావు

శ్రీ గుమ్మడేల వెంకట రమణయ్య

# ముత్తుకూరులో కోడిపందాలు

ముత్తుకూరు మండలంలో కోడి పందాలు జోరందుకొన్నాయి. లక్షలాది రూపాయలు ఈ పందాలలో కాస్తుండడంతో చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తున్నారు కోడి పందాల రాయుళ్లు. ముత్తుకూరుతోపాటు మండలంలోని పలుప్రాంతాలలో ఈ పందాలు జరుగుతున్నా పోలీసులు వీటిని

**పట్టించుకోని పోలీసు**

అరికట్టేందుకు తీసుకొన్న చర్యలు మాత్రం శూన్యం. ఈ పందాలు నిర్వహించే వాళ్లు ముందుగానే ప్రణాళిక వేసుకొని రోజు ఒక ఊరిలో ఎంపిక చేసిన ప్రదేశాలలో నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. సెలవుదినాల్లో అయితే విచ్చలవిడిగా పందాలు కాస్తున్నారు. దీనికి తోడు ఇక్కడకు వచ్చేవాళ్లు మద్యం సేవించి వస్తుండడంతో వారి ఆగడాలు శృతిమించిపోతున్నాయి. కృష్ణపట్నంలోనూ పెద్దమొత్తంలో కోడిపందాలు కాస్తున్నట్లు సమాచారం.



వేదాయపాళెం ఎంజిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ప్రజారాజ్యం పార్టీ మొట్టమొదటి జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆ పార్టీ నాయకులు.

# వార్తల్లో మత్స్యకళాశాల

ముత్తుకూరు మత్స్యకళాశాల విద్యార్థులు ఆత్మహత్యాయత్నం సంచలనం కల్గించింది. కళాశాలలో బిఎస్సీ ఫైనలియర్ చదువుతున్న కమలేంద్ర, పూర్ణచంద్రలు నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో కలకలం రేగింది. బిఎస్సీ ఫిషరీస్ చదివిన వారికి ఎఫ్‌డివో ఉద్యోగావకాశాలు

**నిద్రమాత్రలు మింగిన విద్యార్థులు**

కల్పించాలని పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినా స్పందన లేనందున ప్రాణం తీసుకోవాలని అనుకొన్నట్లు వారు లేఖలో వ్రాసిపెట్టినా అసలు విషయం డీన్ చాముండేశ్వరి ప్రవర్తనే విద్యార్థుల ఆత్మహత్యాయత్నానికి కారణమనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. కళాశాలలో ర్యాగింగ్ చేసే విద్యార్థుల్లో కొందరికి ఆమె మద్దత్తు ఇవ్వడం వల్ల వివాదం చెలరేగి విద్యార్థులు ఆత్మహత్యయత్నం చేసుకొనేంత వరకు వెళ్లిందని పలువురు చెప్పుకొంటున్నారు.

# తెలివిమీరిన మహిళలు

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సహజంగా తమ భర్త పేరు చెప్పడానికే సిగ్గుపడుతుంటారు. అలాంటిది ఏకంగా భర్తలు వుండగానే వారు చనిపోయినట్లు చూపించి వితంతు పించన్లు తీసుకొంటున్న ఘటికులైన మహిళలు వున్నారంటే అంతా కాలమహిమేనని అనక తప్పదు. ఈ ఉదంతం పొదలకూరు మండలంలో చోటు చేసుకొన్నది. కళ్లెదుట కట్టుకొన్న వాడు తిరుగుతున్నా భర్త చనిపోయాడని చెప్పి వితంతు పించన్లు తీసుకొనే మహిళలను ఏమనాలో మహిళాలోకమే తేల్చుకోవాలి. చాలాకాలంగా తాటిపర్తి, నల్లపాళెం, వరదాపురం తదితర గ్రామాలకు చెందిన 150మందికి పైగా మహిళలు వితంతు పించన్లను స్వాహా చేస్తున్నారు. భర్త వున్నా చనిపోయాడని చెప్పి కాసుల

**భర్తలు బతికుండగానే చనిపోయారని పించన్లు**

కోసం కక్కుర్తిపడి మహిళలు వితంతువులుగా మారడం వారి మనసుకు ఎలావున్నా, గ్రామస్తులు తట్టుకోలేకపోయారు. దీన్ని చూడలేక ఎట్టకేలకు అధికారులకు సమాచారం ఇవ్వడంతో అసలు విషయం బయటపడింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు విచారణ జరపడంతో భర్తలు వుండి వితంతువులుగా మారిన ఘరానా మహిళల మోసం వెలుగు చూసింది. వేలాది రూపాయలను తప్పుడు సమాచారంతో దిగమింగిన మహిళలను, వీరితో కుమ్మక్కైన సంఘబంధం సభ్యులపై ఉన్నతాధికార్లకు సమాచారం ఇచ్చి దాని ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు విజిలెన్సు అధికారులు చెబుతున్నారు. తోటపల్లి గూడూరు మండలం కోడూరు, వరిగొండ పంచాయితీలలోనూ కొందరు ఛోటా నాయకులు, దళారులు దొంగ

తొరవ 14వ పేజీలో



మూలస్థానేశ్వరుడి నూతన రథ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని దేవస్థానం ఛైర్మన్ రేబాల వెంకటరెడ్డికి అందజేస్తున్న డాక్టర్ అనిల్.



మహిళలపై చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలుపుతున్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ, మహిళా కార్యకర్తలు.

# పొదలకూరు బస్టాండుకు కొత్తకళ

ఎట్టకేలకు పొదలకూరు బస్టాండ్‌కు మోక్షం లభించింది. దశాబ్దకాలంగా మరమ్మత్తులకు నోచుకోక, నిలబడేందుకు తగిన వసతిలేక, పందుల సంచారంతో అవస్థలు పడుతున్న ప్రయాణీకులకు ఊరటనిచ్చేలా బస్టాండు మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు అధికారులు. 20 లక్షల రూపాయలు వెచ్చించి పనులు చేపట్టారు. వర్షాకాలం వస్తే బస్టాండులోకి అడుగుపెట్టాలంటే ప్రయాణీకులు భయపడేవారు. మోకాలిలోతు గుంటలు, చెత్తాచెదారాలతో, బురదమయంగా వున్న బస్టాండులో బస్సుల కోసం నిలబడాలంటే ప్రయాణీకులకు నరకప్రాయంగా వుండేది. ఎట్టకేలకు ఈ బస్టాండుకు కొత్త రూపురేఖలు కల్పిం

**జడ్పీ ఛైర్మన్ చొరవతో పనులు**

చేందుకు అధికారులు ముందుకు రావడంతో జనం సంతోషిస్తున్నారు. జడ్పీ ఛైర్మన్ కాకాణిగోవర్ధన్‌రెడ్డి చొరవ చూపడంతో బస్టాండుకు మరమ్మత్తులు ప్రారంభమయ్యాయి. బస్టాండు లోపల సిమెంట్ ఫ్లోరింగ్ చేయడం దగ్గర్నుంచి అన్నిపనులు పూర్తి చేసి ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూస్తారట.

# తప్పల తడిక ఆ జాబితా!

ఉపాధ్యాయుల సీనియారిటీకి సంబంధించి ఇటీవల జిల్లా విద్యాశాఖ కార్యాలయం విడుదల చేసిన జాబితా తప్పులతడకగా వుంది. స్కూలు అసిస్టెంట్లు, తత్సమాన క్యాడర్లకు చెందిన టీచర్ల సీనియారిటీ లిస్టును జాగ్రత్తగా విడుదల చేయాల్సిన విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అన్ని తప్పులేదొర్లాయి. గతంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల పేర్లు ఈ జాబితాలో చోటు చేసుకోవడంతో ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కొత్తగా నమోదు కావాల్సిన టీచర్ల పేర్లు అసలే లేకపోవడం, వున్నపేర్లు పాతవికావడం, నిబంధనలు పాటించకపోవడంతో ఈ జాబితా

**సీనియారిటీ లిస్టులపై ఉపాధ్యాయుల లబోదిబో**

గందరగోళానికి తావిచ్చింది. సర్వేపల్లి జడ్పీహైస్కూలులో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకయ్య గతంలో పదోన్నతి పొందినా ఈ జాబితాలో ఆయన పేరు తిరిగి నమోదు కావడం, అలగానిపాడు జడ్పీ హైస్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు జాబితాలో లేకపోవడంతో ఉపాధ్యాయుల్లో అయోమయం నెలకొని వుంది.




మునిసిపల్ రోడ్డులోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న శాసనమండలి సభ్యుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం. వేదికపై సిపిఎం నేత భాస్కరాజా, ఎస్ఎఫ్ఐ నాయకులు.




# గాడితప్పిన జిల్లా పాలన!

మునుపెన్నడూ లేని విధంగా జిల్లా రెవిన్యూ యంత్రాంగం నిస్తేజంగా వుంది. పరిపాలనను చక్కదిద్దవలసిన జాయింట్ కలెక్టర్, డిఆర్వో జిల్లా యంత్రాంగం మీద పట్టు సాధించలేకపోతున్నారు. దీనివల్ల ఫైళ్లు నడవడమే కనాకష్టంగా మారింది. గతంలో ఒక్క రోజులో నడిచే ఫైల్, ప్రస్తుతం పదిహేను, ఇరవై రోజుల తర్వాత కూడా ఏ టేబుల్‌పై వుందో చెప్పలేని దుస్థితి దాపురించింది. జాయింట్ కలెక్టర్ అదుపాజ్ఞలలో నడిచే పౌరసరఫరాల శాఖలో అవినీతి పెచ్చుపెరిగింది. కిరోసిన్ హోల్‌సేల్ డీలర్లు, రైసుమిల్లర్ల అసోసియేషన్ నాయకులు ఈ ఆఫీసులో చక్రం తిప్పుతున్నారు. క్రిందిస్థాయి సిబ్బంది ఎంతో రిస్క్‌చేసి పట్టుకొన్న ధాన్యం, బియ్యం, ఎరువుల లారీలను పైస్థాయి అధికారులు లాలూచీతో రాత్రికి రాత్రి వదిలేస్తున్నారు. వీటికి సంబంధించిన ఒక్క కేసులో కూడా అపరాధ రుసుం వసూలు చేసిన దాఖలాలు లేవు. విజిలెన్సు అధికారులు ఎంతో ప్రయాసపడి పట్టుకొన్న లారీల విషయంలో కూడా రెవిన్యూ

**యంత్రాంగంపై పట్టులేని వున్నతాధికారులు**

శాఖ నుంచి సరైన సహకారం లభించడంలేదు. పట్టుకొన్న లారీకి పౌరసరఫరాలు, రెవిన్యూశాఖ అధికారులు కలసి 50వేల నుండి లక్ష రూపాయల వరకు లంచం తీసుకొని వదిలేసిన సాధ్యశ్యాలు ఎక్కువ. బహిరంగమార్కెట్‌లో 20 రూపాయలకే సూపర్‌ఫైన్ బియ్యం అమ్మేటట్లు చేయడంలో రెవిన్యూ, పౌరసరఫరాల శాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ రోజుకు నగరంలో కిలో సూపర్ ఫైన్ రకం బియ్యం 30 రూపాయలు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న కిలో రెండు రూపాయల బియ్యం పథకం అమలులో సవాలక్ష లోటుపాట్లున్నాయి. సామాన్యుల ఫోటోలు తీసిన రేషన్‌కార్డులు ఇప్పటికీ పంపిణీ చేయలేదు. ఓటర్ల లిస్టులు ఎంత అబందరగా వున్నాయో అందరికీ తెలిసిందే. ఇందిరమ్మ గృహనిర్మాణానికి కావల్సిన ఇళ్లస్థలాల విషయంలో ప్రభుత్వం ఉదారంగా 200 శాతం మార్కెట్ విలువ పెంచి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఇళ్లస్థలాలకు భూసేకరణ చేయ

తొరవ 14వ పేజీలో

# ఇసుక లారీల పని పట్టిన ఎస్పీ!


పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఇసుక లారీలు.

జిల్లాస్థాయి అధికారులైన కలెక్టర్, ఎస్పీలు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎటువంటి అవినీతి అక్రమానికైనా అడ్డుకట్ట వేయగలరు. నెల్లూరు కలెక్టర్, ఎస్పీల బంగ్లాల మీద గత కొన్నాళ్లుగా పొట్టేపాళెం, జొన్నవాడ రీచ్‌ల నుంచి చెన్నైకు ఇసుక అక్రమ రవాణా అవుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు నాలుగు రోజులు రవాణా, భూగర్భగనుల శాఖాధికారులు హంగామా చేసి ఆ తర్వాత వూరుకొన్నారు. ఇసుక స్మగ్లర్లు జాతీయ రహదారి ప్రక్కనుండే మనుబోలు, చిల్లకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ పోలీస్‌స్టేషన్లకు నెలకు 20వేల రూపాయల వంతున మామూళ్లు ఇచ్చి తమ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. నెల్లూరులోని పోలీసాఫీసు, తన బంగ్లా మీదుగా ఇసుక అక్రమ రవాణా జరగడం ఎస్పీ మల్లారెడ్డికి రోషం తెప్పించినట్లుంది. ఆయన గద్దించేసరికి నగర సిఐ వీరాంజనేయరెడ్డి, కాస్త కరకు డ్యూటీ చేసే మీసాలు లేని ట్రాఫిక్ ఎస్ఐ బృందం కలసి 42 ఇసుక లారీలను సీజ్‌చేసి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పెట్టారు. ఈ లారీల యజమానులకు 80 లక్షల రూపాయల జరిమానా విధిం

**ఎన్నాళ్లకో మంచి పని?**

చారు: మళ్లీ ఇసుక స్మగ్లింగ్ చేస్తూ కనిపిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక స్మగ్లర్లు; రవాణా, భూగర్భ గనుల శాఖాధికారులకు నెల మామూళ్లు ఇస్తున్నారు. ఈ రెండు శాఖల్లో అవినీతిని నిరోధించే సత్తా ఎవరికీ లేకపోవడం వల్ల పెన్నమ్మకు అంతిమంగా గర్భశోకం మిగులుతోంది.





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

**పాఠకులకు ప్రత్యేక కానుక**

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 కాలంలో చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

**సంవత్సర చందా రూ.200/-** **జీవిత చందా రూ.1000/-**

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక





# పేదల కడుపు కొడుతున్న ప్రభుత్వాలు

అభివృద్ధి అనేది కావాలి... అయితే అది పేదల కడుపు కొట్టేదిగా వుండకూడదని నర్మదా బచావో ఉద్యమ నేత, ప్రముఖ పర్యావరణవేత్త, జాతీయ ప్రజాఉద్యమాల వేదిక కన్వీనర్ మేధా పాట్కర్ అభిప్రాయపడ్డారు. జన విజ్ఞాన వేదిక 11వ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె పలు విషయాలపై కుండబ్రద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థికమండళ్ల పేరుతో పెద్దఎత్తున పారిశ్రామికవేత్తలకు ఖరీదైన భూములు, పంటలు పండే భూములను ధారాదత్తం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. ఎస్ఇజడ్‌ల ముసుగులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చేస్తుందని ఆరోపించారు. పరిశ్రమలు ఏర్పడితే మంచిదే, వాటికి పంటలు పండించని భూములను, పనికిరాని భూములను అందించాలే తప్ప రైతుల కడుపుకొట్టి భూములు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. దీనివలన ఆహార భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం వుందని ఆందోళన

**మేధాపాట్కర్ చిటపట**

వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 800లకు పైగా గిరిజన గ్రామాలు ఖాళీ కానున్నాయని, ముఖ్యమంత్రి వంచనకు ఇది పరాకాష్ట అన్నారు. దేశంలో పలు రాష్ట్రాలు ఇదే తీరులో నడుస్తున్నాయి. కానీ సహజ వనరులు ప్రజల సొత్తన్నారు. రైతులు,

తొరవ 14వ పేజీలో


మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
తెలివైన పెట్టుబడి
Gangotri
Green Fields
SAROVAR GREEN FIELDS
JAHNAVI
Dr.Bhargavaram Sarvepalli
Chairman & Managing Director
Jahnavi Infrastructures (p) Ltd.
Flat No.102, 'A' Block, Maheswari Towers, Opp : Music World
Road No-1. Banjarahills, Hyderabad-34
Ph : 040-23312741, 23312841
Mobile : 99085 24336, E-mail : jahnavirealtors@yahoo.co.in
web : www.jahnaviinfrastructures.com

# 17వ డివిజన్‌లో వీధిలైట్లు వెలగవు!

నెల్లూరు మునిసిపాలిటీ నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగి మూడు సంవత్సరాలు పూర్తయినా అభివృద్ధి



మంచినీటి కొళాయిచుట్టూ చేరిన మురుగునీరు.

మాత్రం ఒక్క అడుగు ముందుకు సాగలేదు. ముఖ్యంగా తెలుగుదేశం కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో పనులు చేపట్టడం లేదు. కార్పొరేటర్లు ప్రతిపాదించిన పనుల గురించి పట్టించుకొనే దిక్కు లేకుండా పోయారు. కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా డివిజన్ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు కార్పొరేటర్లు. డివిజన్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం, అభివృద్ధి పనులు చేయాలన్న సంకల్పం వున్నప్పటికి అధికారుల సహకారం అందడం లేదు.

మునిసిపల్ కార్పొరేషన్ పాలక వర్గంలో ఏర్పడిన విభేదాలను అధికారులు, సిబ్బంది తమకు అనుకూలంగా మలచుకొంటున్నారు. పారిశుద్ధ్యసిబ్బంది దగ్గర నుంచి కమిషనర్ వరకు ఎవరికి వారు బాధ్యతల నుంచి తప్పించుకొంటున్నారు. 17వ డివిజన్‌కు తెలుగుదేశం పార్టీకి చెందిన అంచల వెంకటవాణి కార్పొరేటర్‌గా ఎన్నికైనారు. ఈ డివిజన్ పరిధిలో హరనాధపురంలోని ఒకటి, రెండు వీధులు, సర్వేపల్లి కాల్వకట్ట దక్షిణంవైపు ప్రాంతం, వసంతోపు ప్రాంతాలు వస్తాయి. ముఖ్యంగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలు డ్రైనేజి, పారిశుద్ధ్యం, రోడ్లు, వీధిలైట్లు తదితర సమస్యలతో సతమతమవుతున్నారు. త్రాగునీటి సరఫరా కొంతమేర బాగుంది. హరనాధపురం ఒకటి, రెండు వీధులలో డ్రైనేజి కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. డ్రైనేజి కాల్వల ద్వారా వెళ్లాల్సిన మురికి నీరు రోడ్లపైకి చేరుతుంది. వర్షం వస్తే మురికినీటిలో నడిచివెళ్లక తప్పదని స్థానికులు చెబుతున్నారు. సర్వేపల్లి కాల్వకట్ట దక్షిణంవైపు నివాసం వుండే ప్రజలు నడిచేందుకు సరైన రోడ్డులేక అవస్థలు పడుతున్నారు. వసంతోపు ప్రాంతంలో కొంత మేర రోడ్లు బాగున్నా రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగక ఇబ్బంది పడుతున్నారు. వీధిలైట్ల పరిస్థితి డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఒకేలా వుంది.

తన డివిజన్ పరిధిలో కనీసం వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ కమిషనర్‌ను కోరినా కూడా ఫలితం లేకుండా పోయిందని కార్పొరేటర్



వెలగని వీధిలైటు.

అంచల వెంకటవాణి వాపోతున్నారంటే అధికారులు ఎంతమేరకు విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో 17వ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి పనులు, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యపై పలువురు వెల్లడించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.

## వీధిలైట్లు వేయాలి!



మా డివిజన్‌లో చాలా రోజుల నుంచి సక్రమంగా రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగడం లేదు. చీకటిపడితే వీధుల్లోకి రావాలంటేనే మహిళలు భయపడుతున్నారు. ఇటీవల కాలంలో చిల్లర దొంగతనాలు కూడా అధికంగా జరుగుతున్నాయి. వీధిలైట్లు ఏర్పాటు చేయడంతోపాటు డ్రైనేజి కాల్వలు, సిమెంటు రోడ్లు నిర్మించాలి.

వెంకటమ్మ, స్థానికురాలు.

## రోడ్లు అధ్వాన్నం!



మా డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. అన్ని డివిజన్లలో సిమెంటు రోడ్లు వేస్తున్నారు. మా డివిజన్‌లో సిమెంటు రోడ్లు ఎందుకు వేయడంలేదో అర్థం కావడం లేదు. అలాగే డ్రైనేజి కాల్వలు కూడా సక్రమంగా లేవు. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకొన్నా పట్టించుకొనే దిక్కులేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

కె. మోహన్‌రావు, స్థానికుడు.



# ప్రభంజనం సృష్టిద్దాం తరలిరండి!





ప్రజారాజ్యం పార్టీ
ప్రేమే లక్ష్యం... సేవే మార్గం...

పల్లె తల్లి గుండె చప్పుళ్లు వినగలిగినవాడు
రైతన్నల సమస్యలకు పరిష్కారం చూపగలవాడు
పట్టణవాసుల బాధలన్నీ తెలిసినవాడు, తీర్చగలవాడు
సామాన్య మధ్యతరగతి ప్రజల ప్రగతికి బాటలు వేయగలవాడు
రాజకీయ రంగంలో ఆణిముత్యం, నీతినిజాయితీల నిలువుటద్దం
ప్రజానాయకుడైనా ప్రజాసేవకుడిగానే వుండేవాడు
మనవాడు - మనందరివాడు
ప్రజారాజ్యం పార్టీ అధినేత

## శ్రీ చిరంజీవి గారు

ముకుళిత హస్తాలతో మన ముందుకొస్తున్నాడు
ప్రజాసేవకు అవకాశం ఇవ్వమని అర్థిస్తున్నాడు

**చిరంజీవిని ఆశీర్వదిద్దాం - విజయీభవ అని దీవిద్దాం.**
**రాష్ట్ర ప్రగతికి రాచబాట వేద్దాం.**

## రండి.. కదలిరండి... తరలిరండి!

**04.01.2009 ... సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు.**
**05.01.2009 ... పొదలకూరు, కసుమూరు, ముత్తుకూరు, నెల్లూరు.**
**06.01.2009 ... కోవూరు, బుచ్చి, ఆత్మకూరు, వింజమూరు, కావలి.**

పై బహిరంగ సభలలో ప్రజారాజ్యం పార్టీ కార్యకర్తలు
మరియు అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన.

**ప్రజారాజ్యం పార్టీ**
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా





# స్వాగత సుమాంజలి

సామాజిక న్యాయం నినాదంతో
రాష్ట్రమంతా ప్రభంజనం సృష్టిస్తూ...
సింహపురి గడ్డపై కాలిడుతున్న
ప్రగతిరథ సారథకుడు, అందరిచే **మెగాస్టార్** గా
కీర్తింపబడుతున్న
శ్రీ **చిరంజీవి** గారికి
స్వాగతం... సుస్వాగతం!

6వ తేది ఆత్మకూరులో జరుగు సభకు ప్రజారాజ్యంపార్టీ
నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు
వేలాదిగా విచ్చేసి జయప్రదం చేయమనవి.

**వల్లూరు విజయభాస్కర్‌రెడ్డి**
ప్రజారాజ్యంపార్టీ నాయకులు, ఆత్మకూరు.



# మనసున్న మంచి మనిషికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు....
నిరాడంబరమే మానవునికి వెలలేని ఆభరణం
దానికి నిలువెత్తు దర్పణం మీరు
క్షమత, సమత, మమతలు మనసు నిండా కూడిన
మంచి మనిషి మీరు
పూలలో సువాసన, మనుషులలో యోగ్యత
దాచినా దాగని గుణాలు
నీతి, గొప్ప ప్రతిభా సంపత్తులు కలిగివుంటే
శ్రమవాటికి మెరుగులు దిద్దుతుంది
స్వయంకృషితో ఆదర్శ కాంట్రాక్టర్‌గా ఎదిగినా
అందరికీ ఆపన్నహస్తం అందించే
మీ ఔదార్యం... సేవాభావం
అమోఘం... అనుసరణీయం...!



శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు
నెల్లూరు

**NTR TYRES**
**B. MAJID KHAN & B. AAMIR KHAN**
NELLORE

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.